# ఈ రాత్రి

## విశ్వనాథ గణపతి రావు

శోభనం గది వింత సోయగాలీనుతుంది. పందిరి మంచం చుట్టూ మల్లెపూలదండలు, గుబాళించే అత్తరు సువాసనలు... వెన్నెల పరిచినట్లు మిల్క్‌బల్బ్ వెలుతురు... మంచంపై అమ్మాయి మనసులాంటి మెత్తని పరుపు, దానిపై అబ్బాయి వయసులాంటి తెల్లని దుప్పటి... 'లవ్‌మీ' కిస్‌మి అన్న దిండ్లతో వింత పోకడలు పోతుంది.

నిండుగా అలంకరించుకుని పాలమరుగులాంటి చీరతో మంచంమీద కూర్చుని తొలిరేయి విందును పసందుగా చవిచూడాలన్న కోరికతో తమకంగా ఎదురు చూస్తుంది నవ వధువు సునంద. ఆమెను ఆ గదిలో మల్లెల సౌరభం మైమరపింపచేస్తుంది. అత్తరు సువాసనలు కైపు కలిగిస్తుంది. ఆ రెండూ మిళితమైన వింత సుగంధం ఈ రాత్రి కరుగుతున్న కొద్దీ ఆమె తనువులో ఏదో తెలియని తమకం, నులివెచ్చని బాధ కలిగించసాగాయి.

అలా ఎంతసేపు నిరీక్షించిందో ఆమెకే తెలియలేదు. మాగన్నుగా నిదురపడితే అలా నీటిపై ఎండ వేడికి కలవబాల సొలిపోయినట్లు మంచంమీద వాలిపోయింది.

టీపాయ్ మీదవున్న గ్లాసులో పాలు చల్లబడి పోతున్నాయి.

మంచంమీద పరిచిన నలగని మల్లెలు నవ్వుతున్నాయి

ప్లేట్లో స్వీట్లు తిట్టుకుంటున్నాయి.

అప్పటికి తీరికయింది పెళ్ళికొడుకు గోపాల్‌కి. నిద్రపోతున్న సునందను చూసి ఫక్కున నవ్వాడు.

ఉలిక్కిపడి లేచింది గువ్వపిట్టలా సునంద. గోపాల్‌ని చూసి లేచి నిలుచుంది. తెల్లని బట్టల్లో అతడామెకు మన్మథుడ్లా కనిపించాడు. అదే అంది అతడితో తలదించుకుని సిగ్గుపడుతూ!

"ఛీ! వాడెవడు?... గోపాల్‌లా కాకుండా నేను అతడిలా కనిపించడమేమిటి?" అన్నాడు సీరియస్‌గా భార్యను ఆటపట్టించాలని.

కాని సునంద తక్కువదేంకాదు. అందుకే "ఏం నన్ను అప్సరసలా ఉన్నావు అన్నారు పెళ్ళిచూపుల్లో... మరి అదెవర్తి? నేను సునందలా కాకుండా దానిలా కనిపించడమేమిటి?" అంది లోలోన నవ్వుకుంటూ!

దానితో ఖంగుతిన్నాడు గోపాల్! దగ్గరగా వెళ్ళి ఆమె గుండ్రని భుజాలు పట్టుకుని నిమురుతూ వెరీగుడ్! ఫరవాలేదే నాకు తగ్గ భార్యవనిపించావు అన్నాడు మెచ్చుకోలుగా!

ఆమె సిగ్గు పడుతూనే అతడి గుండెమీద వాలిపోయింది. అతడామెను హదివి పట్టుకున్నాడు. అతడి కౌగిలిలో ఆమె పరవశం పొందింది.

"సునందా నీవు నా ప్రాణం!" తన్మయంగా అన్నాడు.

"మీరు నాకూ అంతే!"

"సునందా!"

"ఊ"

"ఏమైనా మాట్లాడు"

"ఏం మాట్లాడను?"

"ఏమైనా సరే! నీ ఇష్టం"

'మీ కౌగిలిలో ఎప్పటికీ ఇలా వెచ్చగా ఉండిపోవాలి!"

"చలికాలం ఫరవాలేదు. ఎండాకాలం కూడానా?"

సునంద గలగల నవ్వింది. ముత్యాల్లాంటి పలువరస తళుక్కున మెరిసేలా! అతడూ ఆమె నవ్వుతో శృతి కలిపాడు.

"ఛీ నేనిక మాట్లాడను బాబూ!" సిగ్గుపడింది సునంద.

"ఇక మాట్లాడకపోవడమే మంచి ది. అనవసరంగా కాలం కరిగిపోతుంది" అంటూ ఆమెనలాగే పట్టుకొని మంచంమీద కూర్చోవాలని వంగగానే సునంద నిటారుగా నిలుచుండిపోడవంతో అతడి ముఖం ఆమె స్తనద్వయం మధ్యకు చేరి ఇరుక్కుపోయింది.

సునందకు ఆ భాగమంతా జివ్వున లాగింది. అందుకే అతడి జుట్టులోకి చేతివేళ్ళు జొప్పి హత్తుకుంది

అతడు ఆమె నడుంచుట్టూ చేతులేసి బిగించి పైకెత్తి మంచంమీద పడుకోబెట్టాడు. అప్పుడు ఆమె పైట స్థానభ్రంశం చెంది జాకెట్టులో బిగుతుగా బంధింపబడ్డ ఎత్తుల నిటారుతనం అతడ్ని ఊరించింది. తెల్లగా మెరుస్తున్న ఆమ పొట్టను, లోతైన నాభిని... దానిక్రింద పొందికగా మడచి లోలంగాలోకి దోపిన చీర కుచ్చెళ్ళను చూసి మరాగలేకపోయాడు గోపాల్! గబగబా వాటిని విప్పేయబోయాడు. ఇష్టంగావున్నా వద్దని వారించింది సిగ్గుపడుతూ సునంద. ఆమె మూడ్‌తో తనకు పనిలేదన్నట్టు తన పని చేసుకుపోయాడు. తనముకున్నది చేసి ఆమె నగ్న శరీరాన్ని తనివితీరా చూసి ఆమెపై వాలిపోయాడు. అలవోకగా ఆమె పెదవులు అందుకుని మధురసుధలను గ్రోలసాగాడు. వెన్నెలముద్దలాంటి ఆమె పాలిండ్లు అతడి గుండెకింద నలిగిపోసాగాయి. సునందకు బాధ కలిగే బదులుగా అనిర్వచనీయమైన హాయిని కలిగింది. ఒళ్ళంతా మత్తుతో నిండిపోయింది.

> క్రూరంగానే కాకుండా జుగుప్స పుట్టేలా ప్రవర్తించాడు గోపాల్! ఆమెనే బట్టలిప్పుకోమన్నాడు. తన బట్టలూ ఇప్పమన్నాడు. తనను ఎత్తుకుని నగ్నంగా గదంతా తిప్పమన్నాడు. చేయనంటే నమిలేసేలా చూశాడు.

ఆ కలయిక అపూర్వమైన అనుభూతి కలిగించసాగింది.

"మన ఈ కలయిక ఇంత మధురంగా ఉంటుందను కోలేదు గోపాల్!" అంది అతడి పెదవులు వీడి, కళ్ళు తమకంతో మూసుకుంటూ!

"నాకూ ఇప్పుడేగా తెలిసింది"

"నిజంగా?"

"అనుమానమా?"

అతడి నోటిని చేతితో మూసేసింది సునంద.

"ఈ రేయి ఇక మాటలతో గడపనన్నారు!... మరలా ఇదేమిటి?" మత్తుగా అంది అతడ్ని అల్లుకుపోతూ!

గోపాల్ ఇక మాటలు ప్రక్కన పెట్టి ఆమెలో ఆనందాన్ని ఆటగా వెదుక్కుంటూ ఆమెకు తృప్తి కలిగేలా పంచి ఇచ్చాడు.

ఇద్దరి మధ్యా కాలం కరిగిపోయి ఆ దంపతులకు నూతనోత్సాహాన్ని ఇచ్చింది ఆ రేయి.

అప్పుడే ఎవరో చెంపమీద చెళ్ళున చరిచారు సునందను.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది.

ఎదురుగా గోపాల్... ముఖంనిండా కోపంతో క్రూరంగా చూస్తున్నాడు.

తనను తను చూసుకుంది సునంద. తన కౌగిలిలో దిండు ఉంది. మెత్తని ఆ దిండులోకి బిగి సడలని తన వక్షాలు గుచ్చుకుని ఉన్నాయి. కంగారుగా దిండును విడిచి జారిన పైటను సర్దుకుని లేవబోయింది.

లేవబోతున్న ఆమె తలమీద చేయివేసి విసురుగా వెనక్కినెట్టి "ఏం? నేవొచ్చేవరకూ ఆగలేకపోతున్నావా? నీ స్థితిని ఎవడైనా చూసిఉంటే అవకాశంగా తీసుకుని నాకన్నాముందు శోభనం చేసి పోతాడు! ఛీ నీవు బరితెగించిన ఆడదానిలా ఉన్నావు" అంటూ అసహ్యంగా ముఖంపెట్టి పైనపడ్డాడు. చీరకొంగు పట్టుకుని పరపరా లాగేసాడు. జాకెట్టు హుక్స్‌లు మెల్లగా విప్పాల్సింది పోయి పటపటా తెంపిపారేసాడు. బ్రాను ప్రక్కకునెట్టి కసిగా మీదకు ఉరికి ఇష్టమొచ్చిన చోటల్లా కొరికి రాక్షసానందం పొందసాగాడు.

సునందకు మతిపోయింది. 'ఇదేమిటి' ఎంతో మధురంగా గడుస్తుందనుకున్న ఈ రేయి ఇలా ఏ సరససల్లాపాలూ లేకుండా యాంత్రికంగా ఛీ ఇతడు మనిషిలా లేడు. తన స్నేహితురాళ్ళు చెప్పింది నిజమేనన్నమాట? వాళ్ళు అంటుంటే తను వాళ్ళ నోళ్ళు మూయించినందుకు ఇప్పుడు తనకే సిగ్గుగా




ఉంది. ఇతనితో ఈ ఒక్కరాత్రే ఇలా రాక్షస రాత్రిగా గడిస్తే ఇంకెక్కడ? జీవితమంతా ఇలాగే నో తన వల్లకాదు.

ఆరోజు సునందకు పెళ్ళిచూపులు జరుగుతున్నాయని తెలిసి కాలేజీనుండి ఫ్రెండ్సంతా మూకుమ్మడిగా వచ్చి పడ్డారు.

"ఏయ్ సునందా కాబోయే మీ వారు పోలీసట కదా?"

"ఊ " తలదించుకుని సిగ్గుపడుతూ చెప్పింది సునంద, డ్రస్సింగ్ టేబుల్ముందు డ్రస్సప్ అవుతూ!

"అయితే మీ వారు శోభనం గదిలో శృంగార ఘట్టం సరసంగా జరపరు. రేప్! మానభంగమే! అలాగైతేనేగాని ఆయనకు తృప్తిగా ఉండదు"

"లాకప్‌కొచ్చే ఆడవాళ్లమీద వాళ్ళ ప్రయోగాలు మరచి పోతారేంటి?"

"ఒకవేళ కోపం వచ్చిందనుకో చేత్తో కొట్టరు నిన్ను!"

"మరి దేనితో కొడతారే!"

"లాఠీతో"

"ఛీ... ఊరుకోండే! అతడలా కనిపించడంలేదు!"

ఓసారి దగ్గరికెళ్ళిచూడు! ఆయన మంచితనం నీకే ముందు చూపిస్తాడు."

"ఫ్రెండ్స్ కామెంట్స్‌కి తలదించుకుని నవ్వుకుందే గాని అతడు నిజంగా రాక్షస ప్రవృత్తిగల వాడనుకోలేదు. వాళ్ళ మాటలను సీరియస్‌గా తీసుకుని ఇతడ్ని పెళ్ళిచేసుకోకపోయినా— బావుండేది! అసలు దీనంతటికి కారణం ఆ పొట్టి బాబాయ్ ఆశీర్వాదాన్ని అనాలి! 'కుర్రాడు మంచివాడు! మంచి సాంప్రదాయంగల కుటుంబం వాళ్ళది. నమ్రత, అణుకువా గలవాడని నమ్మించి నా గొంతు కోశాడు... అనుకుని తేరుకుని చూసుకునేసరికి తన ఒంటిమీద బట్టలు లేవు. నగ్నంగా ఉన్న తనను ఏవేవో చేసి వెళ్ళి సోఫాలో కూర్చుని సిగరెట్టు కాలుస్తూ పొగను రింగులుగా వదులుతూ కనిపించాడు గోపాల్!

'కనీసం సిగరెట్టయినా కాల్చే అలవాటులేదండి ఆ కుర్రాడికి' అన్న బాబాయ్ మాటలు గుర్తొచ్చాయి సునందకు.

చల్లని ఫేన్ గాలికి అక్కడక్కడ ఒంటిమీద పడ్డ పంటి గాట్లు చుర్రుమని మండగానే దుప్పట్నే పైకి లాక్కుని కళ్ళు మూసుకుంది సునంద.

* * *

మరుసటిరోజు—

రెండో రాత్రి...

క్రూరంగానే కాకుండా జుగుప్స పుట్టేలా ప్రవర్తించాడు గోపాల్! ఆమెనే బట్టలిప్పుకోమన్నాడు. తన బట్టలూ ఇప్పమన్నాడు. తనను ఎత్తుకుని నగ్నంగా గదంతా తిప్పమన్నాడు. చేయనంటే నమిలేసేలా చూశాడు. తన గుట్టు ప్రదేశంలోకి వేళ్ళు జొనిపి

కదిపేవాడు. కాదంటే కొట్టాడు. తమకంగా స్పృశించాల్సిన వక్షాలతో ఆడుకున్నాడు. ముద్దులతో నింపాల్సిన తనువంతా రక్కులతో నింపాడు.

బిగి కౌగిలిని మరింత బిగిగా చేసి ఉక్కిరి బిక్కిరిగా ఊపిరాగిపోయేలా చేశాడు.

ఎప్పటికో కార్యం పూర్తిచేసి నిద్రపోయాడు.

అతడ్ని చూసిన సునందకు పులిని కాపలా పెట్టుకుని నిద్రపోతున్నట్టుగా అనిపించింది.

* * *

ఉదయానికి సునందకు ఒళ్ళంతా నొప్పులతో జ్వరం వచ్చేసింది. మనసంతా కకావికలమైపోయింది.

పెళ్ళికాకముందు ఎన్నో కలలు కంది, తొలిరేయి మలిరేయి గురించి అందరాడపిల్లల్లాగే. కానీ తన కలలన్నీ కల్లలైపోయాయి ఆ రెండు రాత్రులు. ఇక మిగిలివుంది ఈ రాత్రి! మూడో రాత్రి.. పద్ధతి ప్రకారం మూడు రాత్రులు గడిస్తేనేగానీ భార్య భర్తలమధ్య బంధం పటిష్టం కాదని ఎవరో అనగా వింది తను. కానీ తన విషయంలో అది నిజంకావడం లేదు. రాత్రి రాత్రికీ తమ మధ్య బంధం దూరమవుతుంది. ఈ రాత్రితో తెగిపోయినా ఆశ్చర్యపోనవసరంలేదు. ఇవే ఆలోచనలు చీకటిపడే వరకూ సునందకు.

ఒళ్ళు నొప్పులు, జ్వరం తగ్గడానికి మందు పుచ్చుకోలేదుగానీ నిద్రపట్టడానికి స్లీపింగ్ పిల్స్ మింగి పండుకుంది.

"పిల్ల బెదిరిపోయినట్లుంది. అందుకు జ్వరం వచ్చేసింది" అంది సునందకు వరసొచ్చిన మేనత్త శాంతమ్మ ముసిముసిగా నవ్వుతూ!

"ఫర్వాలేదులే! ఈ రాత్రితో ఆ బెరుకూ, బెంగా పోతాయి. మూడో రాత్రి కదా?" అంది ప్రక్కింటి పిన్ని వరలక్ష్మమ్మ?

'ఈ రాత్రి' అన్న మాట వినగానే గుండె గుభేలుమంది సునందకు. ఈ రాత్రి తనపై ఇంకెన్ని అసుర చర్యలు ప్రయోగిస్తాడో ఆ మానవుడు అనుకుంటూనే ఇవన్నీ అమ్మకూ, నాన్నగారికీ చెప్పేస్తేనో అనుకుంది సునంద మరలా!

అనుకుందేగానీ ఎందుకో చెప్పలేకపోయింది. ఈ లోకంలో ముఖ్యంగా మనదేశంలో మగవాడి ఆధిక్యతకూ అణిచివేతకూ స్త్రీ తలవొగ్గి ఎందుకుండిపోతుందో అందుకే సునందా ఉండిపోయింది. అంతే కాకుండా ఆమె తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితీ ఓ కారణమేమో! ఈ పెళ్ళి చేయడానికి తను తలలు తాకట్టు పెట్టి మరీ చేశారు. ఒకవేళ తను గోపాల్‌ను ఎదిరించి అతడితో తెగతెంపులుచేసుకుంటానని అంటే ముచ్చటగా చేసిన పెళ్ళిని మూన్నాళ్ళ ముచ్చటచేశావటే అంటూ తల్లిదండ్రులేమైపోతారోనన్న ఆలోచన, శంక లేకపోలేదు. అదే ఆమె మౌనాన్ని బలపరిచింది.

ఆమె ఆలోచనల తీవ్రతముందు స్లీపింగ్ పిల్స్ పవర్ ఫెయిలయ్యింది కాబోలు కంటిమీదకు కాస్త కునుకుకూడా రాలేదు.

సంధ్యావేళ చీకట్లు ముసురుకుంటుంటే సునంద గుండెలో భీతి తెరలు పరుచుకోసాగాయి. తల్లి అలంకరిస్తే తయారయ్యి వచ్చి మంచంమీద ముడుచుకుని కాళ్ళమధ్య తలపెట్టుకుని కూర్చుంది.

ఎప్పుడు తలుపు తెరుచుకుని వచ్చాడో గోపాల్ భుజంమీద చెయ్యివేశాడు. ఉలిక్కిపడి ఆ చేతిని పామునుచూసినట్టు చూసింది సునంద. చూసి భర్త ముఖంవైపు చూడ్డానికి భయపడుతూ తలదించుకుంది. ఆమె శరీరమంతా సన్నగా కంపించసాగింది.

రెండు భుజాలూ పట్టుకుని పైకి లేవదీశాడు: గోపాల్! ఆమెను. అప్పుడు చూసింది అతడి ముఖంలోకి! చూసి ఉలిక్కిపడింది. దానికి కారణం అతడి ముఖంలో నిన్నటి క్రూరత్వం లేదు. కళ్ళనిండా వెన్నెలలాంటి చల్లని జాలి చూపులు కురుస్తుండడమే!

'జ్వరమొచ్చిందని జాలి నటిస్తున్నాడేమో!' అనుకుంది సునంద.

ఆమెను అలాగే గుండెకు అదుముకుని 'నన్ను క్షమించు సునంద. నీవింత బేలవని అనుకోలేదు. అనుకుంటే నీమీద ఇలాంటి ప్రయోగం చేసేవాడ్ని కాను".

"ప్రయోగమా! అంటే" గులాబీరేకుల్లాంటి కనురెప్పలు ఎత్తి అర్థం కానట్టు చూసింది భర్త కళ్ళలోకి!

"అవును సునందా! పెళ్ళి చూపుల్లో నీ ఫ్రెండ్స్ పోలీసులందరూ దుర్మార్గులుగా అభివర్ణిస్తే నీవు మౌనం వహించావు. నీవూ వాళ్ళలాంటి దానివేనన్న అభిప్రాయంతో వాళ్ళను మాటలనే నేను చేసి చూపించి నీకు బుద్ధొచ్చేలా చేయాలనుకున్నాను! నీవు మాట్లాడకపోగా మౌనంగా బాధలన్నీ భరించావు. చివరికి సిక్ అయిపోయావు. నాకే అందరూ ఒకేలా ఉండరని తెలిసేలా చేశావు! నీ మనసులో మంచివాడినన్న అభిప్రాయంతో ఉండాలనుకున్న నేను చెడ్డపేరు తెచ్చుకున్నాను. నన్ను క్షమించు సునందా!" అంటూ ఆమెను మరింత పొదివి పట్టుకున్నాడు.

"మనలో మనకి క్షమాపణ లేమిటి?" అని సినిమా హీరోయిన్‌లా సునంద అనలేదు. కానీ ఇలాంటి ప్రయోగాల వలన ప్రమాదంలేదుగానీ నిజం మాత్రం కానివ్వనని మాటివ్వండి!" అంది.

వెంటనే మాట ఇచ్చేశాడు గోపాల్!

ఇంకా పోలీస్ సర్వీస్‌కి కొత్తవాడు గనుక మాట నిలబెట్టుకుంటాడో లేదో వేచి చూద్దాం!

*



## డెత్

ఓ లాకప్ డెత్ జరిగింది.

లాకప్ ముందు జనం గుమిగూడడంతో కారణం తెలుసుకుందామని వెళ్ళాడు డిఎస్‌పి.

"ఏం జరిగింది" అడిగాడు కానిస్టేబుల్‌ని.

"లాకప్ డెత్‌సార్!"

"అదే ఎలా జరిగింది?"

"ఓ ఖైదీని చితకబాదీ బాదీ నీరసించి చనిపోయాడండి, మన స్టేషన్ ఎస్.ఐ" చెప్పాడు కానిస్టేబుల్.

—డా. కె. నరేందర్ (గోదావరిఖని)



కామూష్

ఎలక్షన్ల పుణ్యమా అని అయోధ్యలోని రాముడు, స్వర్గీయ అంబేద్కర్, దిగివచ్చారు. వారితోపాటుగా సిల్వర్ స్క్రీన్ తారలు, బుల్లితెర తారలు వరేసరి!

అయితే టీవీ రామాయణ్‌లో వైద్యరాజ్ సుసేన్‌యాని రమేష్‌చంద్ర చౌరసియా రావణాసురుడ్ని కూడా తీసుకొచ్చే ప్రయత్నం చేసాడు.

మొన్నామధ్య ఓ బహిరంగసభలో 'భోలో రామచంద్ర' కీ అనగానే సభికులంతా 'జై' అన్నార్ట. అదే హోష్‌లో 'బోలో లంకాపతి రావణ్ కీ' అన్నాట్ట!

జనాలు కిమ్మనలేదు. కామూష్ అయిపోయార్ట! హారా!

—జమిని

